## యూనిట్ మార్చ్ గుజరాత్‌లో కేంద్ర మంత్రికి ఘన సత్కారం

**సిద్దిపేట అర్బన్, నవంబరు 30, ప్రభాతవార్త :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి యూనిట్ మార్చ్‌లో భాగంగా ఆదివారం గుజరాత్ పడదరలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడాల మంత్రి, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి మన్సుఖ్ మండవీయాను సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపల్లికి చెందిన బిజె వైఎం రాష్ట్ర నాయకులు తాటికొండ శ్రీనివాస్, ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కారించారు. దేశాన్ని ఏకం చేసి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన వారిలో ముఖ్యుడైన సర్దార్ వల్లభాయ్‌పటేల్ ఆశయాలను ముందుకు తీసుకపోవాలని మంత్రి సూచించినట్లు తాటికొండ శ్రీనివాస్ తెలిపారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రాన్ని ముక్తిని కల్పించి దేశంలో కలిసేలా చేశారని తెలిపినట్లు తెలిపారు. అతని ఆశయాలు, దూరదృష్టిని పునికి పుచ్చుకొని ముందుకుసాగాలన్నారు, సర్దార్ వల్లభాయ్‌పటేల్ 150వ జయంతి సందర్భంగా గుజరాత్ రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని శ్రీనివాస్ పేర్కొన్నారు.


కేంద్ర మంత్రిని సత్కారిస్తున్న దృశ్యం




## మల్లన్నస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి హరీష్‌రావు

**సిర్గాపూర్, నవంబరు 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో కొలువున్న శ్రీ మల్లన్న స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిలు పాల్గొని మల్లన్నస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ యాదవ సంఘానికి మాజీ సిఎం కేసిఆర్ గుర్తించి మల్లన్న సాగర్ అని పేరు పెట్టారని, యాదవ సంఘానికి గొర్లు ఇచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో యదవ సంఘ నాయకులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంజీవ్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు, మండల యువత అధ్యక్షులు రాజుగౌడ్, గ్రామ యూత్ అధ్యక్షులు నరసాగౌడ్, బిఆర్ఎస్ నాయకులు సాయిలు, మహ్మద్ హుస్సేన్, చీమలపాడు మాజీ ఎంపిటిసి సభ్యులు శాంతాబాయి తదితరులు పాల్గొన్నారు.


హరీష్‌రావు


నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హైమావతి

## రెండో విడత నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి, పొన్నాల క్లస్టర్లలో రెండో విడత నామినేషన్ స్వీకరణను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.హైమావతి ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిట్టపల్లి క్లస్టర్‌లో మిట్టపల్లి,పాండవపురం, మందపల్లి, పొన్నాల క్లస్లర్‌లో పొన్నాల, కిష్టసాగర్, నాంచార్‌పల్లి, గ్రామాల నామినేషన్‌లు స్వీకరిస్తున్నట్లు అధికారులు ఎన్నికల అధికారి, కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో మూడు విడతలుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి దశలో 7 మండలాలు, రెండో దశలో 10 మండలాలు, మూడో దశలో 9 మండలాల్లోని గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. మొదటి విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తైందన్నారు. రెండో దశలో సిద్దిపేట డివిజన్‌లోని అక్బర్‌పేట-భూంపల్లి, తొగుట, మిరుదొడ్డి, దుబ్బాక, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నంగునూర్, నారాయణరావుపేట, చిన్నకోడూరు, హుస్నాబాద్ డివిజన్‌లోని బెజ్జంకి మండలంలో ఈనెల 2 వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలోని 58 క్లస్టర్లలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. స్టేజ్-1, స్టేజ్-2 ఆర్వోలు నామినీ అభ్యర్థుల అప్లికేషన్లను క్షుణంగా పరిశీలించిన తర్వాతనే స్లిప్ అందజేయాలన్నారు. క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల పరిధిలో నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోనికి అనుమతించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు.

### గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసే వరకుప్రజావాణి రద్దు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ హైమావతి ఆదివారం తెలిపారు.ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి నిర్వహించడం జరగదని ప్రజావాణి కార్యక్రమం కోసం ప్రజలు ఎవరూ రావొద్దన్నారు.




## జీతం గోరంత.. బాధ్యత ఊరంతా

నామమాత్రంగా సర్పంచుల గౌరవ వేతనం
రూ.600 నుంచి రూ.6,500కు చేరిన వైనం
ఎన్నికల్లో పోటీకి భారీగా ఖర్చు
ఆస్తులు అమ్మి మరీ నెగ్గటానికి ఆరాటం
కుర్చీ కోసం హోరాహోరీ పోరు

**టేక్మాల్, నవంబరు 30 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. గ్రామ సర్పంచ్‌గా పిలిపించుకోవాలన్న తపనతో చాలామంది ఆశావాహులు ఖర్చుకు వెనకడుగు వేయకుండా ఆస్తులు అమ్ముకుని ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. ఇంతా ఖర్చు పెట్టి సర్పంచ్‌గా గెలిస్తే వారికి నెలకు వచ్చే వేతనం రూ.6,500 మాత్రమే. అది కూడా నెలనెలా రాదు. ఎప్పుడో ప్రభుత్వం గ్రాంటు ఇచ్చినప్పుడు తీసుకోవాలి. 1992కు ముందు వరకూ సర్పంచ్‌లకు వేతనాలు లేవు. ఆ తర్వాత చిన్న గ్రామపంచాయతీ సర్పంచ్‌కి రూ.600, మేజరు గ్రామ పంచాయతీ సర్పంచ్‌కు రూ.1000 చొప్పున ఇచ్చారు. ఆ తర్వాత తెలంగాణ విభజన అనంతరం కెసిఆర్ అధికారంలోకి వచ్చాక 2015 ఏప్రిల్ 1 నుంచి సర్పంచ్ వేతనం రూ.5వేలు చేశారు. ఆ తర్వాత 2021లో రూ.6500కు పెంచారు. గతంలో గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తే పర్సెంటేజీల రూపంలో కొంత ఆదాయం సమకూరేది. 2018 తర్వాత నుంచి గ్రామాల్లో అభివృద్ధి పనులు పడకేశాయి. అక్కడక్కడా చేపట్టిన పనులకు పెట్టుబడి పెట్టినా ప్రభుత్వం నుంచి బిల్లులు మంజూరులో ఏళ్ల తరబడి జాప్యం జరిగింది. దీంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు మీద వడ్డీలు కట్టుకోవాల్సి వస్తోందని పలువురు మాజీలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇంత తక్కువ వేతనంతో పెట్టుబడి పెట్టి పనులు చేసి ప్రజాభిమానాన్ని కూడగట్టుకుని .. మళ్లీ ఎన్నికలలో పోటీకి దిగటానికి ఒకే కారణం గ్రామ ప్రథమ పౌరునిగా గుర్తింపు. ఆ హోదా, దర్పం, దర్జా దక్కించుకోవడం కోసం ఆస్తులు అమ్మి అయినా సరే, అప్పులు చేసైనా సరే గద్దె నెక్కడమే లక్ష్యంగా ఆరాటపడుతున్నారు.

## టేక్మాల్‌లో మూడు పంచాయతీలు ఏకగ్రీవం..

ఎన్నికలు వద్దు..ఏకగ్రీవమే ముద్దు
రాజీ బాటలో టేక్మాల్ మండలం
మూడు పంచాయతీల్లో ఏకగ్రీవం
మిగిలిన చోట్ల ఏకాభిప్రాయానికి కసరత్తు

**టేక్మాల్, నవంబరు 30 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ ముగియనుండటంతో రాజకీయం వేడెక్కింది. ఎన్నికలను ఏకగ్రీవం చేసుకుంటే పంచాయతీలకు ప్రభుత్వం రూ.10లక్షలు నజరానా ఇస్తామని ప్రకటించడంతో రాజకీయ పార్టీల నాయకులు దృష్టి సారించారు. పంచాయతీల్లో సర్పంచ్ పదవికి ఆశావహులు ప్రధాన పార్టీల నాయకులు, గ్రామ పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఏకగ్రీవం చేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వం అందించే నజరానాతో గ్రామాభివృద్ధి చేసుకుందామని పేర్కొంటున్నారు. అంతే కాకుండా గ్రామాల్లో ఘర్షణలు ఉండవని, ప్రశాంతమైన వాతావరణం ఉంటుందంటున్నారు. టేక్మాల్ మండల పరిధిలోని సాలోజిపల్లి మహ్మద్ ఇర్షత్, చల్లపల్లి, ఎల్లంపల్లి సంగీత, హసన్ మహమ్మద్‌పల్లి కునునోత్ చందు అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు. ఈ గ్రామ పంచాయతీలకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే వేయడంతో అవి ఏకగ్రీవ పంచాయతీలుగా ఏర్పడ్డాయి. మండలంలోని మరికొన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.



అంతేకాకుండా ఎన్నికలు కూడా ఏకగ్రీవం చేసుకునేందుకు నాయకులు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. 2018లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని మల్కాపూర్, సంగ్యాతండా, చంద్రు తండా, హసన్ మహమ్మద్‌పల్లి, చెరువు ముందల తండా పంచాయతీ ఎన్నికలను ఏకగ్రీవం చేసుకున్న విషయం తెల్సిందే.

## పంచాయితీ ఎన్నికల సందడి షురూ...

-గెలుపు గుర్రాలవేటలో
పార్టీనేతలు తలమునకలు
-యువకులు తగ్గేదే లే
అన్నట్లుగా సమరానికి సై

**మనూర్, నవంబరు 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 22 గ్రామ పంచాయితీలకు డిసెంబరు 17న జరిగే పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల (గెలుపు గుర్రాలు) కోసం పార్టీల నాయకులు తర్జన భర్జన పడుతున్నారు. గ్రామాల్లోని ఏ ప్రధాన వీధి, టీ కొట్టులు, వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్ల చూసినా పంచాయితీ ఎన్నికలపైనే చర్చించుకోవడం కానవస్తుంది.
ఆ పార్టీ నుంచి గా అభ్యర్థి గీ పార్టీ నుంచి గీ అభ్యర్థి పోటీ చేస్తారంట, పార్టీ ప్రధాన నాయకులు ఎవరికి మద్దతు పలుకుతారో అంటూ చర్చించుకుంటుండగా నాయకులు సైతం గెలుపుగుర్రాల వేటలో తర్జన భర్జన పడుతున్నారు. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటితేనే వెంటనే రానున్న ఎంపిపి, జడ్పీటిసి ఎన్నికల్లో తమ బలం నిరూపించుకునే అవకాశం ఉంటుందని నాయకులు ఆలోచిస్తూ గెలిచే అభ్యర్థులనే బరిలో నిలపాలని ఆలోచిస్తూ అభ్యర్థుల వేటలో ఉన్నారు. పలు గ్రామాల్లో తమకు ప్రజల మద్దతు ఉందని, తమకు మద్దతు పలకాలని నాయకులను అభ్యర్థిస్తుండగా పలు గ్రామాల్లో యువకులు తమకు అవకాశం కల్పించాలని, గ్రామాల అభివృద్ధి తమతోనే సాధ్యమంటూ ప్రచారం చేసుకుంటున్నారు.
నామినేషన్‌ల గడవు దగ్గర పడుతుండటంతో యువకులు తగ్గేదే లే అన్నట్లుగా సమరానికి సై అంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు సైతం బలమైన అభ్యర్థుల వేటలో నిమగ్నమయ్యారు. పలు గ్రామాల్లో బిజెపి మద్దతుతో సర్పంచ్ స్థానానికి పోటీ చేసే యోచనలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.
డిసెంబరు 3వ తేదీ నుంచి 22 సర్పంచ్ స్థానాలకు, 184 వార్డు స్థానాలకు పోటీ చేసేందుకు అభ్యర్థులు తమ నామినేషన్‌ను దాఖాలు చేయాల్సి ఉంది. నాయకులు పరిస్థితి అభ్యర్థుల వేటలో ఉండగా పోటీ చేసే ఆసక్తి ఉన్న వారు తమకు మద్దతు దొరుకుతుందో లేదో అని, ఇక ప్రజల పరిస్థితి ఏ నాయకుడిని గెలిపించుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందో అని ప్రజలు ఆలోచి స్తుండటంతో గ్రామంలో ఎన్నికల సందడితో గ్రామాలు ఉన్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

## ఘనంగా మల్లన్నస్వామి జాతర ఉత్సవాలు

**సిర్గాపూర్, నవంబరు 30, ప్రభాతవార్త:** మల్లన్నస్వామి జాతర ఉత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటున్నారు.జాతర ఉత్సవాల్లో భాగంగా పోతరాజుల విన్యాసాలు ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలోని పురవీధుల్లో గుండ్రంగా ఉన్న అగ్ని జ్వాలల మధ్య నృత్యాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పించారు. ఆలయం వద్ద యాదవుల సంఘం ఆధ్వర్యంలో కళాకారులు మల్లన్నస్వామి చరిత్రపై ఒగ్గు కథ కాలక్షేపాన్ని నిర్వహించారు. జాతర ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు.


మల్లన్నస్వామి జాతరలో పోతరాజుల ప్రదర్శనల దృశ్యం


పాపన్నపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన రాష్ట్ర స్థాయికి ఎంపికైన కబడ్డి జట్లు

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు
## 28 మంది క్రీడాకారుల ఎంపిక

**పాపన్నపేట, నవంబర్ 30, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయిలో జరగనున్న కబడి సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగంలో మెదక్ జిల్లా నుండి 28 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు కబడి అసోసియేషన్ కార్యదర్శి రమేష్ వెల్లడించారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆదివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ సెలక్షన్స్ నిర్వహించారు , ఇందులోబాలికల విభాగం నుండి 70 మంది, బాలుర విభాగం నుండి 75 మంది పోటీల్లో పాల్గొనగా, 14 మంది చొప్పున రెండు విభాగాలలో కలిపి 28 మంది రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆయన వివరించారు. బాయ్స్ విభాగం క్రీడాకారులు మహబూబ్నగర్లో జరిగే కబడ్డీ స్టేట్మెంట్లో పాల్గొంటారని, గర్ల్స్ విభాగం వారు రెండవ తేదీ నుండి నల్గొండలో జరిగే స్టేట్మెంట్లో మెదక్ జిల్లా నుండి పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ ఎంపికలో అసోసేషన్ సభ్యులు గోపాల్, శ్రీకాంత్,రవి , శేషు ప్రశాంత్,ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర, జాతీయ క్రీడలకు చిరునామా పటాన్ చెరు

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరులో ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లా కోకో క్రీడలు**

**విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్**

**పటాన్ చెరు నవంబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్ర, జాతీయ క్రీడలకు వేదికగా పటాన్ చెరు పట్టణాన్ని తీర్చిదిదరుతున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా గత మూడు రోజులుగా జరుగుతున్న 44వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లా అండర్ 14 బాలుర బాలికల కోకో క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ముగింపు వేడుకలకు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అండర్ 14 బాలుర విభాగంలో ఆదిలాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో, రంగారెడ్డి జిల్లా జట్టు రెండవ స్థానంలో, హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచాయి. అండర్ 14 బాలికల విభాగంలో ఆదిలాబాద్ ప్రథమ స్థానంలో మహబూబ్ నగర్ రెండవ స్థానంలో, నల్లగొండ మూడవ స్థానంలో నిలిచాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్వతహాగా క్రీడాకారుడునైన తనకు క్రీడారంగాన్ని ప్రోత్సహించడం సంతోషాన్ని అందిస్తుందని తెలిపారు. క్రీడలకు కేంద్రంగా పటాన్చెరును తీర్చిదిద్దడంలో భాగంగా ఏడు కోట్ల రూపాయలతో మైత్రి మైదానాన్ని ఆధునికరించామని గుర్తు చేశారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందిస్తే మానసిక ఆరోగ్యం, శారీరక ధారుడ్యంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. క్రీడాకారుల కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ సొంత నిధులతో ఉచిత వసతి, భోజనం, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కోకో జాతీయ జట్టుకు కోచ్ గా వ్యవహరించిన నరేష్, రిఫరీ నరేష్ లను ఎమ్మెల్యే జీఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోకో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, సీఐ వినాయక రెడ్డి, జిల్లా అధ్యక్షులు హరికిషన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కోకో అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే దృశ్యం

## మల్లన్న స్వామి చల్లని ఆశీస్సులు అందరిపైనా ఉండాలి

**మల్లన్న జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మాజీమంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**నారాయణఖేడ్, నవంబర్ 30 ప్రభాతవార్త :** నారాయణఖేడ్ మండలం అనంత సాగర్ గ్రామంలో మరియు సిర్గాపూర్ మండల కేంద్రంలో మల్లన్న జాతర మరియు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్‌రావు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంతో పాటుగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మల్లన్న స్వామి వారి చల్లని ఆశీస్సులు అందరిపైనా ఉండాలని అన్నారు. వారి వెంట రాష్ట్ర గిడ్డంగుల మాజీ కార్పొరేషన్ చైర్మెన్ మఠం భిక్షపతి, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి, రవీందర్ నాయక్, నారాయణఖేడ్ మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, సంజీవరావు పాటిల్, నియోజకవర్గంలోని మాజీ ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, సర్పంచులు, అనంత సాగర్ గ్రామం నాయకులు ,సిద్దు, నర్సింలు, రాజు మరియు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


మల్లన్న పట్నం వద్ద మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి.


మల్లన్నస్వామిని దర్శించుకుంటున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి.

## కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధిచెబుతారు

**మాజీ మంత్రి హరీశ్‌రావు**

**నారాయణఖేడ్, నవంబర్ 30 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా మోసం చేస్తుందని, సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో కలసి నిర్వహించిన ప్రెస్‌మీట్ లో ఆయన మాట్లాడారు. కెసిఆర్ హయాంలో గత ప్రభుత్వంలో ఏడు విడతలుగా రైతుబంధు అందించామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే రైతుబంధు ఇచ్చి రైతులను మోసం చేస్తుందని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రస్తుతం కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతుబంధు వేస్తానని చెప్పడంతో 70 లక్షల ఎకరాల రైతులకు నష్టం వాటిల్లనుందని తెలిపారు. కావున తెలంగాణలో ఒక కోటి 46 లక్షల మందికి రైతుబంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం గ్రామపంచాయతీలలో ట్రాక్టర్లు మూలన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో చెరువులు, మంచినీరు, చీరలు అందరికీ అందించామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కొందరికి మాత్రమే అందించి చేతులు దులుపుకుంటుందని విమర్శించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో రోడ్లు పూర్తిగా అద్వాన్నంగా మారాయని విమర్శించారు. నియోజకవర్గంలోని సోయాబిన్ రైతులకు మద్దతు ధర అందించి ఆదుకోవాలని కోరారు.


విలేకరులతో మాట్లాడుతున్న తన్నీరు హరీశ్‌రావు.

## సందడిగా మారిన మల్లన్న ఆలయం

**కొమురవెల్లి, నవంబరు 30, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి సన్నిధికి ఆదివారం భక్తులు తరలిరావడంతో సందడిగా మారింది.తెల్లవారు జాము నుంచే దర్శనానికి భక్తులు తరలిరావడంతో ఆలయ పరి సరాలు కిక్కిరిసిపోయాయి. స్వామి వారి దర్శనం కోసం రాష్ట్రం నలుమూలలతో పాటు పొరుగు ఉన్న ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామిని వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ అధికారులు భక్తుల కోసం తాగునీరు, వైద్య సేవలు, ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు .భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో టి.వెంకటేశం, ఎఈవో బుద్ది శ్రీనివాస్ తగు ఏర్పాట్లు చేశారు. కార్య క్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, సూప రింటెండెంట్ నీల శేఖర్, పోలీసు అధికారులు, ఆలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.


భక్తులతో కిక్కిరిసిన మల్లన్న ఆలయం స్వామి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

## హుస్నాబాద్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

ముఖ్యమంత్రి పర్యటనను
ప్రజలు విజయవంతం చేయాలి
రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి
పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్. నవంబరు 30, ప్రభాతవార్త** హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. డిసెంబర్ 3వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హుస్నాబాద్ పర్య టన నేపధ్యంలో సిద్దిపేట కలెక్టర్ హైమవతితో కలిసి సిఎం సభకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభకు జనసమీకరణ జరుగుతుండడంతో వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం, పార్కింగ్, భద్ర తపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లాల పర్య టన చేస్తున్నారని, అందులో భాగంగానే హుస్నాబాద్‌లోని శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాళాశాలకు (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్), రాజీవ్ రహదారి నుండి హుస్నాబాద్ వరకు 4 లైన్‌ల రోడ్డు, అక్కన్న పేట నుండి హుస్నాబాద్ రోడ్డుకు, కోహెడ మండలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు, గిరిజన గ్రామాలకు లింక్ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఇప్పటికే స్విమ్మింగ్ పూల్, వెటర్నరీ హాస్పిటల్, చేపల మార్కెట్, కూరగాయల మార్కెట్ ప్రతిపాదనలు చేశామని త్వరలోనే వాటికి కూడా శంకుస్థాపన చేస్తామన్నారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించిన 20 కోట్లు అభివృద్ధి పనులతో పాటు 8 కోట్ల రూపాయలతో హుస్నాబాద్‌లో అధునాతన డ్రైవింగ్ ట్రాక్‌తో కూడిన ఆర్టీ కార్యాలయానికి, 6 కోట్లతో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటుకు ఉమ్మాపూర్‌లో ఉన్న ఫారెస్ట్‌లో వాకింగ్ ట్రాక్, ఇతర మౌలిక సదుపాయాలతో 10 కోట్ల రూపాయలతో అర్బన్ పార్క్‌ల ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేసి ప్రారంభిస్తారని, ఇంజనీరింగ్ విద్యార్థులకు హాస్టల్‌కి వెళ్లడానికి దూరం అవుతుండడంతో 70 మంది విద్యార్థులకు సైకిల్‌లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో కబడ్డీ అకాడమీ, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ, స్టేడియం అభివృద్ధి, డిగ్రీ కాలేజీ పక్కన స్థలంలో పార్క్ కోసం ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నామని,వంగరలో నవోదయ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎల్కతుర్తిలో జంక్షన్ అభివృద్ధి జరుగుతుందని, అక్కడే ఐటీ బాసర ఏర్పాటుకు కృషి చేస్తున్నాంమని హామీ ఇచ్చారు. హుస్నాబాద్‌లో పారిశ్రామిక కారిడార్‌కు భూసేకరణ పూర్తయిందని దీని ద్వారా ఉపాధి కల్పన జరిగి ఆర్థిక వృద్ధి సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గౌరవెల్లి కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు అవుతున్నాయని ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి హుస్నాబాద్‌ను సస్య శ్యామలం చేసామన్నారు. అనంతరం సర్పంచ్ ఎన్నికలపై చిగురుమామిడి, హుస్నాబాద్ రూరల్, టౌన్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల నాయకులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయడానికి జన సమీకరణకు కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరుపై వారికి అవగాహన కల్పించారు. నియోజక వర్గం లోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయాలని అందుకు నేతలంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. పార్టీ బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటూ ఇతర పార్టీల నుండి చేరాలనుకునే వారిని స్థానిక నేతల సమ్మతితో చేరేలా చర్యలు తీసుకోవాలని మండల అధ్యక్షులకు సూచించారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థి ఒక్కరే ఉండి వారు గెలవడానికి మిగిలిన నేతలంతా ఐక్యంగా పని చేయాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉచిత విద్యుత్, 500కె గ్యాస్, రుణమాఫీ, రైతు భరోసా, ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తన గెలుపుకు కార్యకర్తలు ఎలా పని చేశారో, అందరి గెలుపు కోసం తాను పనిచేస్తా అని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు, అధికారులు ఉన్నారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద

ఘనంగా వినాయక వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో

## నంది, మూషిక శిఖర ప్రతిష్ఠాపన

**జగద్గిరిగుట్ట, నవంబరు 30, ప్రభాతవార్త :** 126 జగద్గిరిగుట్ట డివిజన్ సోమయ్య నగర్‌లోని శ్రీవినాయక వీరభద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన వినాయక వీరభద్రేశ్వరస్వామి, నంది, మూషిక శిఖర ప్రతిష్ఠాపన కార్యక్రమానికి బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, దైవస్మరణద్వారా చేపట్టే ప్రతీ పని వేగవంతంగా పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్రఅశోక్, శ్రీవెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు ముంతాజ్, జగద్గిరిగుట్ట శ్రీ వీరశైవ లింగాయత్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్, దేవాలయ చైర్మన్ శంకర్, ప్రధాన కార్యదర్శి వీరేశం, సభ్యులు జగదీశ్వర్, రాచన్న, నాగేంద్రప్ప, శివ కుమార్, బస్వరాజ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



పనులు ప్రారంభిస్తున్న హన్మంత్‌రెడ్డి

**నిజాంపేట్, నవంబరు 30, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో 4వ, 23వ వార్డులో పలు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కొలన్ హన్మంత్రెడ్డి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరు చేయించారు. మంజూరైన నిధులతో పలు అభివృద్ధి పనులు పూర్తిచేసిన సందర్భంగా ఆదివారం హన్మంత్‌రెడ్డి ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా మదర్ థెరిస్సా పార్క్ చిల్డ్రన్స్ ఎక్విప్‌మెంట్స్ కల్పించడం, సాయి కీర్తిలే అవుట్ పార్క్ ఓపెనింగ్‌తో పాటు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సాయిలక్ష్మి ్మ రోడ్డు, ప్రశాంత్ గోల్డెన్ హిల్స్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, ప్రశాంత్ గోల్డెన్ హిల్స్‌లో పార్క్‌కు పనులు ప్రారంభించడం జరిగిందిన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్‌రెడ్డి, ఎన్‌ఎంసి మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరా, ఆలేటి శ్రీనివాస్. 23వ డివిజన్ అధ్యక్షులు పోచంపల్లి రమేష్ బాబు, సిద్ధనాల సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, నాగరాజు, వీరబాబు, వాసు, శివ యాదవ్, మధు, నారాయణ రెడ్డి, సురేంద్ర యాదవ్, తులసి దాస్, ప్రశాంత్రెడ్డి, మురళి కృష్ణ, ఆదిరెడ్డి, కోటేశ్వర రావు, సుధాకర్, రవీందర్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ స్వరూపులు భగవాన్ సత్యసాయి బాబా



భగవాన్ సత్యసాయి పురస్కారాలను ప్రదానం చేస్తున్న కృష్ణకుమారి

**చిక్కడపల్లి నవంబరు 30 (ప్రభాతవార్త) :** ప్రపంచ శాంతి, ప్రేమ, భక్తి మార్గంలో నడిపించిన ఆధ్యాత్మిక విశ్వగురువు భగవాన్ శ్రీసత్యసాయి బాబాను నిత్యం స్మరించుకుంటూనే ఉంటామని ఆధ్యాత్మిక రచయిత్రి, కళారత్న డాక్టర్ కె.వి.కృష్ణకుమారి పేర్కొన్నారు. ఆదివారం సత్యసాయి బాబా శత జయంతి వారోత్సవాలలో భాగంగా పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, కుసుమ ధర్మన్న కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభ కళా దీక్షితులు కళా వేదికలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జ్యోతి ప్రజ్వాలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భగవాన్ సత్యసాయి బాబా జీవిత చరిత్రపై కవిసమ్మేళనం జరిగింది. ఈసందర్భంగా భగవాన్ సత్యసాయి పురస్కార గ్రహీతలు డాక్టర్ ఆమంచ అంజయ్య, డాక్టర్ ఎస్.రామచంద్రరావు, అరుణ జ్యోతి, డాక్టర్ చింతల రాకేష్ భవాని, డాక్టర్ బలిజేపల్లి నాగరత్నం, మార్గం రాజేష్, డాక్టర్ మహ్మద్ షా, మేడిశెట్టి వెంకటేశ్వర్లు లను శాలువా, మాల, మెడల్, సర్టిఫికేట్, మొమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, డాక్టర్ రాధ కుసుమ, మాగంటి ప్రసాద్‌బాబు, కె.మురళీమోహన్ రాజు, కుసుమ భోగరాజు పాల్గొన్నారు

## కంటోన్‌మెంట్ అభివృద్ధికి కృషి

### బానుక నర్మదమల్లికార్జున్

**కంటోన్మెంట్, నవంబరు 30 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ తెలిపారు. ఆదివారం 5వ వార్డు కాకగూడలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన ఏకలవ్య వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్బగా బానుక మాట్లాడుతూ ఎంపీ ఈటెల రాజేందర్ సహాయ సహకారాలతో బోర్డుప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కమ్యూనిటీ హాల్‌లో లైబ్రేరీ, రీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేయుటకు సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఏకలవ్య వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గంగా ప్రసాద్, ప్రతినిధులు సాయిప్రసాద్, సదానందం, రఘునందన్, అంజయ్య, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జె.రామక్రిష్ణ, బిజెపి నాయకులు బానుక మల్లికార్జున్,టోపీ శంకర్, విజయరామారావ్, నాగభూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏకలవ్య కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బానుక నర్మద, రామక్రిష్ణ

# వైభవంగా విశాల్ సంకీర్తన రథ యాత్ర

**చార్మినార్, నవంబరు 30 ప్రభాతవార్త :** శ్రీచైతన్య గౌడియా మఠం దివాన్‌దేవిడి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ పాతనగరంలోని పలు ప్రాంతాలలో అత్యంత వైభవంగా విశాల్ సంకీర్తన రథయాత్ర జరిగింది. అందంగా అలంకరించిన రథంలో శ్రీభగవాన్ చైతన్య మహా ప్రభూ, భగవాన్ శ్రీరాధాకృష్ణుల విగ్రహాలను ఉంచి ఊరేగించారు. దివాన్‌దేవిడి నుంచి ప్రారంభమైన విశాల్ సంకీర్తన ర్యాలీ గుల్జారాహౌస్, చార్‌కమాన్, బండిఅడ్డ, చేలాపుర, రికాబ్‌గంజ్, అగర్వాల్ కళాశాల, ఫత్తర్‌గట్టి మీదుగా తిరిగి దివాన్‌దేవిడిలోని శ్రీ చైతన్య గౌడియా మఠంకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో అఖిలభారతీయ శ్రీచైతన్య గౌడీయ మఠం రాష్ట్రీయ అధ్యక్షులు స్వామిజీ విష్ణు మహారాజ్, నిరీహ్ మహారాజ్ (అస్సాం), రాంప్రభుజీ (కలకత్తా),స్వామి శుద్ధీఅద్వైది మహరాజ్ (ఒరిస్సా) దేవ్ మహరాజ్ (త్రిపుర),దివాన్ దేవిడి శ్రీ చైతన్య గౌడియా మఠం ఇంఛార్జి శ్రీభక్తి సౌధ జితేంద్రియా, ప్రముఖులు రామ్‌ప్రకాష్, విష్ణు గోపాల్ ప్రభుజీ, హరిప్రధ ప్రభు, కిరణ్ మాతా, రాజేష్, ప్రదీప్, ఆనంద్, రామ్‌ప్రజాద్ పాల్గొన్నారు.

**మూడు రోజుల పాటు ధార్మిక సభలు**

పాతబస్తీ దివాన్‌దేవిడిలోని శ్రీ చైతన్య గౌడియా మఠంలో డిసెంబరు 1 నుంచి మూడవ తేదీ వరకు మూడు రోజుల పాటు ధార్మిక సభలను నిర్వహించనున్నట్లు మఠం ఇంఛార్జి భక్తి సౌధ జితేంద్రియా తెలిపారు. సోమవారం నుంచి బుధవారం వరకు ప్రతీ రోజు సాయంత్రం 6.30 గంటలు నుంచి రాత్రి 9 గంటలు వరకు విశేష ధర్మ సమ్మేళనం మఠంలో జరుగుతుందని ఆయన తెలియజేశారు.



విశాల్ సంకీర్తన రథ యాత్ర.. పాల్గొన్న ప్రముఖులు



గాయిత్రినగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న బండి రమేష్

## కాంగ్రెస్ పాలనను ఆదరిస్తున్న ప్రజలు

### పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ బండి రమేష్

**యూసుఫ్‌గూడ, నవంబరు 30 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద వాడికి అందేలా చూసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు.ఆదివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయిత్రినగర్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బస్తీబాట నిర్వహించారు. ఈ సందర్భంగా గాయిత్రినగర్ కాలనీలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కాలనీలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందేవిధంగా చూడాలన్నారు. స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టారు. గత బీఆర్‌ఎస్ పాలనలో పది సంవత్సరాల పాటు ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు అన్నిరకాల పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, జీహెచ్‌ఎంసీ ఎక్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, డివిజన్ సీనియర్ నాయకులు దేరింటి మస్తాన్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, మోయినుద్దీన్, నరసింహ యాదవ్, కనకయ్య ముదిరాజ్, గాయిత్రినగర్ అధ్యక్షులు కృష్ణారావు, చైర్మన్ లక్ష్మణ్, సతీష్‌రెడ్డి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమాతా నిమిషాంబ దేవి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తోటకూర వజ్రేష్‌యాదవ్, నరసింహారెడ్డి

**బోడుప్పల్, నవంబరు 30 ప్రభాతవార్త :** బోడుప్పల్‌లోని శ్రీ సోమవంశ క్షత్రియ నకాష్ కులస్తుల కులదేవత శ్రీ మాతా నిమిషాంబదేవి ఆలయం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 వార్షిక క్యాలెండర్‌ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు చీరల నరసింహ్మా ,బొమ్మకు కళ్యాణ్, దానగళ్ళ యాదగిరి, విశ్వం గుప్తా, రాపోలు ఉపేందర్,ఆలయ ప్రధాన కార్యదర్శులు కె.అశోక్ కుమార్, సంగు శ్రీనివాస్ , ట్రస్ట్ ధర్మకర్తలు ఎమ్.శ్రీనివాస్‌రావు, బి.హేమచందర్, ఎమ్.సాయిబాబా, రామగిరి శ్రీకాంత్, ఎన్.శ్రీకాంత్, చంద్రశేఖర్, వెంకట్ రాజారావు, కె.ప్రవీణ్ కుమార్, డి. నరేష్ ఆలయ అర్చకులు చంద్రశేఖర్ శర్మ, ఉమకాంత్ శర్మ పాల్గొన్నారు.

### రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు నాగరాజుకు ఆహ్వానం

**జీడిమెట్ల, నవంబరు 30, ప్రభాతవార్త :**

నేషనల్ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ బుద్ధాల అమర్ బాబు రాష్ట్రీయ దళిత సేవ జాతీయ అధ్యక్షుడు అవిధే జేమ్స్, ఓబీసీ అధ్యక్షుడు గూడ ఐలయ్య గౌడ్ కలిసి డిసెంబర్ 6వతేదీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆదర్శనగర్ ఆడిటోరియంలో రాజ్యాంగపరిరక్షణ సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేయాలని కార్మిక నాయకుడు చింతల నాగరాజుని తన నివాసంలో కలిసి ఆహ్వానపత్రికను అందించడం జరిగింది. ఈ సందర్భం గా నాగరాజు మాట్లాడుతూ మన తెలంగాణ గవర్నమెంట్ కాంగ్రెస్ ప్రభు త్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడే ప్రభుత్వమన్నారు.



నల్లగుట్ట వాసులతో సమావేశమైన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

## నల్లగుట్ట బస్తీ అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

**అడ్డగుట్ట, నవంబరు 30 ప్రభాతవార్త:** రాంగోపాల్ పేట్ డివిజన్‌లోని నల్లగుట్టలో మంచినీరు,డ్రైనేజీ, విద్యుత్ వంటి సమస్యలు అస్తవ్యస్థంగా ఉన్నాయని స్థానికులు ఆదివారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తలసానిని కలిసి విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ వాసుల సౌకర్యార్థం నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తన దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు రాజేందర్, సత్య నారాయణ, యశ్వంత్ రావ్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ గౌడ సంఘం అధ్యక్షుడిగా వేముల కేశవనాదంగౌడ్



ఫిజ్జాదిగూడ గౌడ సంక్షేమ సంఘం నూతన కమిటీ

**మేడిపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :** పీర్జాదిగూడ నగర కౌండిన్య (గౌడ) సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం రంగా నాగభూషణంగౌడ్ నివాసంలో నిర్వహించారు.ఈ సందర్బంగా పీర్జాదిగూడ నగర కౌండిన్య (గౌడ) సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్ బత్తిని ముత్యాలు గౌడ్ వ్యవహరించగా, గౌడ సంఘం అధ్యక్షుడుగా వేముల కేశవనాదంగౌడ్,ప్రదాన కార్యదర్శి రంగా నాగభూషణంగౌడ్, కోశాధికారి సత్యనారాయణగౌడ్,ఉపాధ్యక్షులుగా కోటి లక్ష ్మణ్‌గౌడ్,ఉట్కూరి లక్ష ్మణ్‌గౌడ్,జాయింట్ సెక్రెటరీగా పి.బాలరాజ్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా పల్లె మల్లేష్‌గౌడ్,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎం.రమేష్‌గౌడ్, పరకాల విజయకుమార్‌గౌడ్, టి.అంజయ్య గౌడ్, వి.భాస్కర్‌గౌడ్, వి.రాజుగౌడ్, సలహాదారులుగా పలుసం శంకర్ గౌడ్,పల్లె మైసయ్య గౌడ్,పల్లె అమృతంగౌడ్,డొంకెని ఆనందంగౌడ్,లోడే చంద్రయ్యగౌడ్,బత్తిని ముత్యాలుగౌడ్,ఎరుకల విజయ్‌కుమార్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు.సందర్బంగా కేశవనాదంగౌడ్ మాట్లాడుతూ నూతన కమిటీ ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

**ఉప్పల్, నవంబరు 30 ప్రభాతవార్త :** ఉప్పల్ భగాయత్‌లో పులి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన 18వ అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితోపాటు, బిఆర్‌ఎస్ పార్టీ నేతలు జెట్ట కిషోర్, పిల్లి నాగరాజు, గిర్మాజి శ్రీనివాసాచారి, బాషపల్లి నిరంజన్‌చారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప భక్తులు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణలతో ఈ ప్రాంతం మారుమ్రోగింది. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# మీర్‌పేట్‌లో చండీ సుదర్శన రుద్రయాగం

**సరూర్‌నగర్, నవంబరు 30 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ మాజీమేయర్, హుడా మాజీ చైర్మన్ తీగల కృష్ణారెడ్డి తన స్వగ్రామం మీర్‌పేట్‌లో నవ గుండాత్మక నవచండీ పూర్వక సుదర్శన లక్ష్మీ సహిత రుద్రయాగాన్ని ఘనంగా నిర్వహించారు. టికెఆర్ విద్యా సంస్థల క్యాంపస్ మైదానంలో తన సతీమణి తీగల అరుంధతి, కుమారులైన టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ్‌రెడ్డి, ట్రెజరర్ తీగల అమర్‌నాథ్‌రెడ్డి, కోడళ్లు అయిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితారెడ్డి, తీగల తులసిరెడ్డి, కుమార్తె హరితారెడ్డి, మనుమలు, మనుమరాళ్ళతో పాటు పలువురితో కలిసి ఈ మహా యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తీగల కుటుంబ సభ్యులతో పాటు గడ్డమీది లక్ష్మీ నర్సింహారెడ్డి గురుస్వామి, గన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బుడుగం రిషికేష్‌రెడ్డి, చల్లూరి వెంకట్‌రామిరెడ్డి, జె.సంతోష్‌రెడ్డిలు యాగ పూజలు చేశారు. ఈ యాగంలో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే కెఎల్‌ఆర్, కార్పొరేషన్ల చైర్మన్లు చల్లా నర్సింహారెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, సరూర్‌నగర్ మాజీ ఎంపిపిలు సామల రంగారెడ్డి, గుర్రం నర్సింహారెడ్డి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, అల్మాస్‌గూడ పోచమ్మ టెంపుల్ ఛైర్మన్ చప్పిడి సంతోష్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ మాజీ ఛైర్మన్ యెల్మేటి మహేందర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ తీగల సుభాష్‌రెడ్డి, పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.



నవచండీ పూర్వక సుదర్శన లక్ష్మీసహిత రుద్రయాగాన్ని నిర్వహిస్తున్న తీగల కృష్ణారెడ్డి



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలి : ఎమ్మెల్యే

**హైదరాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త:** అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్నపూర్ణనగర్‌లో హోమియోపతి రీసెర్చ్ అండ్ ట్రీటెమెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పెద్ద త్తున వైద్య శిబిరాలను నిర్వహించి మరింత మందికి సేవలు అందించాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ క్రాంతికుమార్‌ను ఎమ్మెల్యే అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, నవంబర్ 30 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగనేష్ తెలిపారు. బస్తీ పర్యటనలో భాగంగా అదివారం 5వ వార్డు శేషచల కాలనీలలో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ వంటి సమస్యలు అస్తవ్యస్థంగా ఉన్నాయని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి సహాయ సహకారాలతో నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంకి రవిందర్, పెద్దాల నర్సింహ, గుజ నాగేందర్ యాదవ్,బిక్షపతి, విష్ణు, భరత్, కాలనీ అధ్యక్షుడు హరినాథ్ పాల్గొన్నారు.

### పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : కొంతం దీపిక



ఈస్ట్ మారేడ్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంబిస్తున్న కొంతం దీపిక

**అడ్డగుట్ట, నవంబరు 30 ప్రభాతవార్త:** మురికివాడల్లో నివాసం ఉంటున్న నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. పుష్పగిరి ఐ పౌండేషన్ సహకారంతో ఆదివారం ఈస్ట్ మారేడ్‌పల్లి, టీచర్స్ కాలనీలోని జిహెచ్‌ఎంసి ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న 200 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అందులో 18 మందికి క్యాటరేట్ అపరేషన్, 120 మందికి కంటి అద్దాలు అవసరం అని వైద్య నిపుణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి ఐ పౌండేషన్ కో ఆర్డినేటర్ వేణు ప్రసాద్, పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు, బిజెపి నాయకులు జిత్తూ,చిన్న వీరయ్య, ప్రశాంత్, సుభాష్,సాయి,గణేష్, శేఖర్,భరత్, సంజయ్, నర్సింగ్, పవన్, నాగేశ్, భాగ్య, సంగీత, సత్య పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ వృత్తిలో నారాయణ చేసిన సేవలు మరువలేనివి

**సైఫాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త:**

రైతాంగ పోరాటం నుంచి ఎదిగి వచ్చిన ఉపాధ్యాయ నాయకుడు కె.నారాయణ అని తెలంగాణ జెఏసి నాయకుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ చెప్పారు. ఆయన మరణం ఫెడరేషన్‌కు, ఉపాధ్యాయులకు తీరని లోటని చెప్పారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో టిపిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన నారాయణ సంతాపసభలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం ఎనలేని పోరాటాలు చేసి విజయం సాధించారని ఆయన కొనియాడారు. పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం, పిఆర్‌టియు స్థాపన కోసం క్రియాశీలక భూమికనున పోషించడమే కాకుండా సంఘానికి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి, సమాజంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా సమాజ మార్పు కోరకు కృషి చేయాలని సూచించారని ఆయన వివరించారు. ఎపిటిఎఫ్ మాజీ అధ్యక్షుడు ఎ.నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను అభ్యుదయ భావాలు గలవారిగా నిబద్ధతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే వారుగా మార్చడంలో నారాయణ ముందున్నారని కొనియాడారు. ఈ సమావేశానికి టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్‌కుమార్ అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ కె.లక్ష్మినారాయణ, ప్రొఫెసర్ చక్రధర్‌రావు, నాయకులు గోవర్ధన్, హనుమాండ్లు, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.



నారాయణ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

## సంస్కృతిరత్న ధర్మారావుకు అభినందన సత్కారం

**చిక్కడపల్లి నవంబరు 30 (ప్రభాతవార్త) :**

అసాధారణ సకలకళా సాంస్కృతిక సేవా మూర్తి ధర్మారావు అని వక్తలు పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల అంతర్జాతీయ సాంస్కృతిక కార్యక్రమాల ప్రముఖ నిర్వాహకులు, సమీకృత అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సారస్వత సంఘం 'ఇట్కలా' అధ్య క్షుడు, సంస్కృతిరత్న డా.కె.ధర్మారావును ఆదివారం ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో జిత్ మోహన్ మిత్ర మండలి ఆధ్వర్యంలో సత్కరించడం జరిగిందని సంస్థఉపాధ్యక్షుడు ఆదివారం చిక్కడపల్లి ఇట్కలా కార్యాలయంలో ప్రత్యేక సమావేశంలో చిరతనగండల ఆంజనేయులు తెలియజేసారు. ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు మాట్లాడుతూ సంస్కృతిరత్న ధర్మారావు రాజ మండ్రి నగర శివారు గ్రామ వాసిగా ఆరు దశాబ్దాల గా అంతర్జాతీయం తెలుగు సాంస్కృతిక,సాహిత్య సినిమా రంగాలకు చేసిన వివిధ కళా సేవలకు, రచయిత, నటుడు సినీ పరిశ్రమ హిత లఘు చిత్ర నిర్మాతగా, విభిన్న ప్రక్రియలో బహుషా తెలుగు సాంస్కృతిక నిర్వాహకులు మరెవరు లేరన్నారు. ప్రపంచ అగ్ర తెలుగుసాంస్కృతిక సేవాసంస్థ తానాలో ఆరు దశాబ్దాల అంతర్జాతీయ నిర్విరామ సాంస్కృతిక సినీ సకల కళా మూర్తి గా ధర్మారావు ఆపాదించిన అపూర్వ గౌరవానికి, గర్వ పడుతు న్నామని చెప్పారు. తొలుత జితమొహన మిత్ర మండలి గాయని గాయ కులు హిందీ తెలుగు సినీ గీతాలను మధురంగా ఆలపించి సభికుల నందరిని అలరించాయి.

# కెవిసిఎస్ విద్యార్థికి రాష్ట్ర స్థాయి అవార్డు

-- అభినందించిన పాఠశాల యాజమాన్యం..



రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించిన 6వ తరగతి విద్యార్థి కార్తికేయ.

**తాండూరు, నవంబరు 30, ప్రభాతవార్త:** తాండూరు పట్టణం పోట్లీ మహారాజ్ దేవాలయ ప్రాంగణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలో ప్రతిభ కనబరిచి సత్తాచాటాడు. ఆదివారం హైదరాబాద్‌లోని కోఠిలో ఉన్న గుజరాతీ మహా విద్యాలయలో నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పోటీలో కేవీసీఎస్‌లో చదువుతున్న 6వ తరగతి విద్యార్థి జి. కార్తికేయ ద్వితీయ స్థానంలో నిలిచాడు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీలలో కార్తీకేయ రెండో స్థానంలో నిలిచి అథితుల చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంస పత్రం అందుకున్నారు. కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో చదువుతన్న కార్తీకేయ రాష్ట్ర స్థాయి అవార్డు సాధించడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్, యాజమాన్యం, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు.


# ఒకరి రక్తదానం ఇంకొకరికి ప్రాణదానం

మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్



**కేశంపేట, నవంబరు 30, ప్రభాతవార్త:** ఒకరిచ్చే రక్తదానం ఇంకొకరికి ప్రాణదానం అవుతుందని లేమామిడి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో ఆదివారం ఆమనగల్ లైన్స్ క్లబ్ వారు లైన్స్ క్లబ్ మెంబర్ అంజిరెడ్డి, ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లేమామిడి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్,కాసు శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ. ఒకరు ఇచ్చే రక్తంతో మరొకరి ప్రాణం కాపాడవచ్చు అని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సమయానికి రక్తం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు . ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, భరత్, రాఘవేందర్, కావాలి నరేష్, రైమత్, హరి శంకర్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కు ఆత్మీయ సన్మానం




జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ఘట్‌కేసర్ నాయకులు

**ఘట్‌కేసర్, నవంబరు 30, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్‌యాదవ్‌ను ఘట్‌కేసర్ నాయకులు సన్మానించారు. నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాలులో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్, యాదవ సంఘం నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, యాదవ సంఘం అధ్యక్షులు రాజబోయిన యాదగిరియాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యాసిడ్‌తాగి ఆత్మహత్యాయత్నం

..చికిత్స పొందుతూ మృతి

**ఘట్‌కేసర్, నవంబరు 30, ప్రభాతవార్త:** ఆర్థిక సమస్యలతో ఓపెయింటర్ యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నం చేయగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌కు చెందిన దాణాల సంతోష్ (40) పెయింటర్‌గా పనిచేస్తుండగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో మద్యం అలవాటు చేసుకొని బానిసైగా మారాడు. ఈనెల 28న రాత్రి 8:30 గంటలకు మద్యం సేవించిన తర్వాత అతను ఇంటి మందు యాసిడ్ తాగి ఆత్మహత్యకు ప్రయత్నం చేశాడు. వెంటనే అతని భార్య భవాని సంతోష్‌ను ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి తరలిచారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సంతోష్ శనివారం తెల్లవారుజామున 3:30 గంటలకు మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతుని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ ఎ.శేఖర్ తెలిపారు.

# అసైన్డ్ భూమి రైతులకు శాశ్వత పట్టాలివ్వాలి

...పేదల భూములు లాక్కోవాలని చూస్తే సిపిఎం ఊరుకోదు
...సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కడిగాళ్ల భాస్కర్



రేగడి దోస్వాడలో రైతులతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కడిగాళ్ల భాస్కర్

**షాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త :** రేగడి దోస్వాడ, మక్తగూడ గ్రామాల్లోని అసైన్డ్ భూమి ఉన్న పేద రైతులకు ప్రభుత్వం వెంటనే శాశ్వత పట్టాలివ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాడిగళ్ళ భాస్కర్ డిమాండ్ చేశారు. షాబాద్ మండల పరిధిలోని రేగడి దోస్వాడ, మక్తగూడ గ్రామాల్లోని అసైన్డ్ భూమి రైతులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల దగ్గర భూములు లాక్కొని బడా పెట్టుబడిదారులకు ఇవ్వాలని దుర్మార్గంగా ఆలోచిస్తుందని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం ఈ చర్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అసైన్డ్ భూములకు శాశ్వత పట్టాలిస్తామని హామీ ఇచ్చారని, హామీలను వెంటనే అసైన్డ్ భూములు ఉన్న రైతులందరికీ శాశ్వత పట్టాలు ఇచ్చి నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సర్వేనెంబర్ 102 లో గల భూమిలో రైతులు సాగు చేస్తున్న పచ్చని పంట పొలాలు ఉన్నాయని, వ్యవసాయానికి యోగ్యమైనటువంటి భూములను ప్రభుత్వం లాక్కోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పేద రైతులందరూ పొలాలలో బోర్లు వేసుకొని సాగు చేసుకుంటున్నారని, పశుపోషణ ద్వారా సమాజానికి పాల ఉత్పత్తులు చేసి అందిస్తున్న రైతుల భూములు లాక్కోవడం సరికాదన్నారు. ప్రభుత్వం దుర్మార్గమైనటువంటి ఆలోచనను విరమించుకోవాలని లేనిపక్షంలో ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, తాజా మాజీ సర్పంచ్ ఎలుకట్టే రాములు, మాజీ ఉప సర్పంచ్ గుండాల శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం..కమనీయం..శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

-రేపు శ్రీరాధాకృష్ణుల కళ్యాణం
-స్వామి రథోత్సవం
-పాల్గొన్న ఎంపీ రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఘట్‌కేసర్‌లో వెంకటేశ్వరస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు (విచ్చేసిన ఎంపీ రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డిలను సన్మానిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్)

ఘట్‌కేసర్, నవంబర్ 30, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో ఆదివారం శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా శిరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞపూజ తదితర పూజలు నిర్వహించారు. శ్రీశివరామకోటి జపయజ్ఞ సర్వాధ్యక్షులు శ్రీసదానంద యోగీశ్వరులు (చింతపండు సంజీవయ్య) ఆధ్వర్యంలో శ్రీఖండవల్లి రమణాచార్యులు, ఎవిఎస్ఆర్‌కె.ఆచార్యులు వైదిక బృందం మంత్రోచ్ఛారణాల మధ్య బ్రహ్మోత్సవాలను ఘనంగా జరుపుతున్నారు. 48వ శ్రీమద్భవద్గీతా జయంతి సందర్భంగా అఖండ హరేరామ నామ సప్తాహము, 506వ శ్రీశివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞము, శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామి రజతోత్సవం సందర్భంగా శ్రీసుదర్శన లక్ష్మీ వేంకటేశయాగసహిత బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీసుదర్శన, లక్ష్మీవెంకటేశ యాగం, శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ వేదికపై శ్రీఅలివేలుమంగ, పద్మావతి, శ్రీవెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు వేద పండితుల మంత్రోచ్ఛారణాలు, భక్తుల గోవిందనామ స్మరణ మధ్య కళ్యాణం జరిపించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లతో పాటు నాయకులు వచ్చి వెంకటేశ్వరస్వామి, రాధాకృష్ణులను దర్శించుకోగా నిర్వహకులు వారిని సన్మానించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌లతో పాటు పలువురు దంపతులు పాల్గొని స్వామి, అమ్మవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి కళ్యాణాన్ని తిలకించి ఆలయంలో స్వామి దర్శనం చేసుకున్నారు. డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించగా పరిసర కాలనీ నుంచి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సోమవారం శ్రీరాధాకృష్ణుల కళ్యాణం, సాయంత్రం ఊరేగింపు జరుగుతుందని భక్తులు పాల్గొనాలని శ్రీమద్భగ్గీతాభక్త సమాజం సభ్యులు కోరారు. సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, సొసైటీ డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మాజీ కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ, జిల్లా బిజెవైఎం అధ్యక్షులు పవన్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, ఎర్రోళ్ల మురళీ, నానావత్ సురేశ్‌నాయక్, ఆలయ కమిటీ సభ్యులు జ్ఞానేశ్వర్, వెంకట్‌రెడ్డి, ఆత్మారాం, వెంకటేశ, నగేశ్‌కుమార్, సత్యనారాయణ, హరగోపాల్, రాంమోహన్, రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, వెంకన్న, విజయ్, నరేశ తదితరులు పాల్గొన్నారు.



గీతామందిర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

# ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి సాముహిక మహాపడిపూజ

-గుర్రపుబగ్గీపై ఉత్సవమూర్తి ఊరేగింపు



అయ్యప్పపూజలో ఎంపీ రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, వజ్రేశ్‌యాదవ్, స్వాములు, భక్తులు

ఘట్‌కేసర్, నవంబర్ 30, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో ఆదివారం శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. శివారెడ్డిగూడ శ్రీదండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయస్వామి దేవాలయంలోని శ్రీధర్మశాస్త్రసేవాసమితి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో సాముహిక పడిపూజ వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అయ్యప్పదేవాలయం నుంచి గుర్రపు బగ్గీపై అయ్యప్పస్వామి ఉత్సవమూర్తిని కేరళ వాయిద్యాలతో అయ్యప్ప శరణుఘోషతో శివారెడ్డిగూడ దేవాయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. సన్నధానం స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి పూజను తిలకించారు. పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు స్వామిని దర్శించుకోగా నిర్వహకులు వారిని శాలువాలతో సన్మానించారు. గురుస్వామి మల్లారెడ్డి ఆధ్వర్యంలో స్వామి పంచామృతం, పూలు, పండ్లతో అభిషేకం చేశారు. అయ్యప్పగీతాలతో స్వాములు కొలచి పూజలు చేశారు. స్వామియే శరణం అయ్యప్ప అనే స్మరణతో పదెనెట్టాంబడిపై కర్పూరహరతులు వెలిగించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిట లాడింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి అన్నప్రసాద వితరణ చేశారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానావత్ రెడ్డియానాయక్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఆలయ చైర్మన్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొమురవెల్లి డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు బండారి అంజనేయులు, కడుపొల్ల మల్లేశ, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, నానావత్ సురేశ్‌నాయక్, గురుస్వాములు కొంతం నర్సింహ్మారెడ్డి, దామోదర్, బండారి జగదీశ్వర్‌గౌడ్, గణేశ్‌గౌడ్, బొక్క చెన్నారెడ్డి, దేశం ప్రభాకర్‌గౌడ్, రామతీర్థ, సన్నిధానం స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అస్తమించిన కార్మిక సూర్యుడు

పాడే మోసిన జాన్ వెస్లీ ప్రముఖులు



పాడే మోసిన జాన్ వెస్లీ ,పలువురు ప్రముఖులు

**యాచారం,నవంబరు 30, ప్రభాతవార్త:** భవన నిర్మాణ రంగంలో తను తాపీ మేస్త్రీ తాపీ రోడ్డు చెక్క తిప్పితే గాని కుటుంబం గడవని పరిస్థితి భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి తనో పెద్దన్నల తయారయ్యాడు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పరితపించే వ్యక్తుల మారాడు. వారి హక్కుల కోసం పోరాటం చేసి పరితపించారు. అప్పటివరకు తాపీ మేస్త్రీ రంగానికే పరిమితమైన బ్రహ్మన్న వామపక్ష భావజాలానికి ఆకర్షితులై సిఐటియు రంగంలోకి కీలక శక్తిగా ఎదిగారు. ఎర్రజెండా నాయకత్వంలోనే సమస్యలు పరిష్కారం జరుగుతాయని నమ్మిన బ్రహ్మన్న 1999 నుండి సిఐటియు లో పనిచేస్తూ వచ్చారు. ఈ మధ్యకాలంలో తీగ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల కార్మిక వర్గంలో శోక సముద్రంలో సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పాలడుగు భాస్కర్ జిల్లా కార్యదర్శి పి యాదయ్య సిఐటియు ఇతర కార్మిక సంఘాల నేతలు సంతాపం తెలిపారు. ఆయన త్యాగాలను కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు సిఐటియు రంగంలో పనిచేశారు. 2000 సంవత్సరం నుండి బ్రహ్మన్న సిఐటి రంగంలో కీలక భూమిక పోషించారు. బ్రహ్మన్న జీవిత కాలం కార్మిక వర్గానికి అంకితం చేశారు. 2000 సంవత్సరంలో యాచారం సిపిఐఎంల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. సిఐటియు యాచారం మండల కార్యదర్శిగా జిల్లా కమిటీ సభ్యుడిగా పని చేశారు. సిపిఐఎం యాచారం మండల కార్యదర్శిగా పనిచేశారు. నియోజకవర్గం లో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలాలలోని అన్ని గ్రామాలు తిరుగుతూ బైకు యాత్రలు చేసి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున కార్మిక రంగాన్ని సమీకరించారు. జడ్పిటిసి అభ్యర్థిగా యాచారం మండలంలో పోటీ చేసి పార్టీ బలోపేతం చేయడంలో బ్రాహ్మణ కీలక పాత్ర పోషించారు. 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో యాచారం బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో ఆయన సతీమణి పెండ్యాల రాజేశ్వరిని యాచారం సిపిఐఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిపారు. ప్రధాన పార్టీలకు గట్టి పోటీని ఇచ్చారు. అదే సంవత్సరం మండల జిల్లా పరిషత్ సంబంధించిన జడ్పిటిసి ఎన్నికలలో బ్రహ్మయ్య సిపిఐఎం అభ్యర్థిగా పోటీ చేశారు. అధికారంలో ఉన్న టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు గట్టి పోటీని ఇచ్చారు. ఇటీవల జరిగిన సిఐటియు జిల్లా మహాసభల్లో ప్రధాన బాధ్యతల నుండి తగ్గారు. కార్మిక వర్గంలో పనిచేస్తున్న బ్రహ్మన్న ప్రజా కళల పట్ల అమీతమైన అభిమానం మక్కువ చూపేవారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడమే కాకుండా కళారూపాల ద్వారా మరింత చైతన్య పరిచేందుకు కృషి చేసేవారు. ఈ కోవాలోనే ఆయన రచయితగా మారారు అనేక పాటలు రాసి కార్మిక వర్గంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రజానాట్యమండలి కళారూపాలకు తన పాటలను రచనల ద్వారా అందిస్తూ మరింత ప్రోత్సహించేవారు. మే డే , కార్మిక దినోత్సవాల రోజులలో కామ్రేడ్ పాషా నరహరిలా వర్ధంతి లలో వారి చరిత్రను వ్యాసంలో రాసి పత్రికలలో ముద్రణకు జర్నలిస్టుగా అప్పుడప్పుడు మారేవారు. కార్మిక వర్గ పక్షపాతి సిపిఐఎం నాయకులు పెండ్యాల బ్రహ్మన్న మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన జాన్ వెస్లీ, సిపిఐఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాల్ కలిసి బ్రహ్మన్న భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి పుష్పగుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బ్రహ్మన్న పాడెను అగ్రనేతులందరూ మోశారు. బ్రాహ్మణ మరణం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి వివిధ కార్మిక సంఘాల నాయకులు వేలాది మంది వచ్చి సంతాపం తెలుపుతూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# అయ్యప్ప నామస్మరణమే ఆయుధం

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

మహా పడిపూజ హాజరైన షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**షాద్‌నగర్, నవంబరు 30, ప్రభాతవార్త:** అయ్యప్ప స్వామి నామస్మరణమే మహా ఆయుధమని ఈ ఆయుధంతో కామ క్రోధ మదమాత్సర్యాలను వధించవచ్చని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. శంషాబాద్ ఫోర్ట్ గ్రాండ్ రోడ్డులో శ్రీ శ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో కమ్మదనం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బొమ్ము అరుణ అంజయ్య గౌడ్ కుమారుడు బొమ్మూ వేణు గోపాల్ గౌడ్ గురుస్వామి నివాసం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిని సన్మానించి ఆశీస్సులు అందజేశారు. హైమద్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఫరూఖ్ నగర్ మండలం దూసకల్ గ్రామానికి చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ మహమ్మద్ హైమద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా ఈరోజు వారి నివాసం లో వారి కుటుంబాన్ని పరామర్శించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట చందు యాదవ్, జగదీశ్వర్,, దామోదర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్,యాదయ్య, అంజి, లక్ష్మణ్, నవీన్ రెడ్డి, మహేష్, యాదిగిరి, యదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పెంపొందించే క్రీడా క్రమశిక్షణ

**సిద్దిపేట రూరల్,నవంబరు 30, ప్రభాతవార్త :** వ్యాయామ విద్య ఉపాధ్యాయుల హక్కుల కోసం పని చేస్తున్నఏకైక వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి అన్నారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం మెరీడియన్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయున్ని నియమించాలన్నారు. స్కూల్ సిలబస్‌లో వ్యాయామ విద్యను అభ్యాస్యాంశంగా చేర్చాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు తమ బాధ్యతలనునిర్వరిస్తూ భవిష్యత్ తరాలకు క్రీడాచేతన, క్రమశిక్షణ,ఆరోగ్యం అందించాల్సి న అవసరం ఉందన్నారు.



జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం

నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికవ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా తోట సతీష్, ప్రధాన కార్యదర్శిగా కదుర్ల హరికిషన్, కోశాధికారిగా విజయరేఖలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అలాగే గౌరవాధ్యక్షులుగా గన్నె రాజరె డ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కమిటీ నుంచి చంద్రయ్య, కిష్టయ్యలు వ్యవహారించి ఎన్నికలునిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సతీష్, హరికిషన్‌లు మాట్లాడుతూ త్వరలోనే మండల కమిటీలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. ఉపాధ్యాయుల అవగాహన కోసం శిక్షణా శిబిరాలు, సెనినార్లు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో క్రీడలను అభివృద్ధి చేసే దిశగా నిరంతరం తమ వంతు కృషి చేస్తామన్నారు. సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు బిక్షపతి, రాజమౌళి, రవికుమార్, శైలజ, సుశీల, సరస్వతి, రజిత, మురళిధర్, రామ్‌నర్సయ్య, రాజమోహన్‌గౌడ్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన యాదవ సంఘం



భూపాలరెడ్డిని సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

**సిర్గాపూర్, నవంబరు 30, ప్రభాతవార్త:** మండలంలోని శ్రీ మల్లన్న స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవ ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిని యాదవ సంఘం నాయకులు సాదరంగా స్వాగతం పలుకగా ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యాదవ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంజీవరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు, గ్రామ యూత్ అధ్యక్షులు నరసాగౌడ్, రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను అడ్డుకుంటాం

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్**

హుస్నాబాద్ టౌన్,నవంబరు30, ప్రభాతవార్త?: పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హుస్నాబాద్ పర్యటనను అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ రాష్ట్రంలోవిద్యారంగసమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన ఫీజులు చెల్లించలేని సిఎం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## సర్పంచ్ ఎన్నికల బహిష్కరణ : సంతోష్ నాయక్

**అక్కన్నపేట, నవంబరు 30, ప్రభాతవార్త :**

అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ గ్రామానికి చెందిన దాదాపు 1500ల ఎకరాల భూమి తప్పుడు రిజిస్ట్రేషన్ జరిగిందని ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులు, నాయకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా పట్టించుకోవడం లేదని గ్రామ సమస్యను పరిష్కరించే వరకు తమ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు మాజీ సర్పంచ్ బానోత్ సంతోష్‌నాయక్ ప్రకటించారు. ఆదివారం రోజున మండలంలోని కూచనపల్లితండా ప్రజలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ సమస్యను ప్రభుత్వం పరిష్కరించే వరకు తమ గ్రామం నుండి ఎవరు కూడా నామినేషన్ కూడా వేయమని, ఇప్పటికైనా వారి సమస్యను అధికారులు, పాలకులు పట్టించుకుని సమస్యను వెంటనే పరిష్కరించకుంటే అమరణ దీక్ష చేసేందుకు కూడా వెనుకాడం అని హెచ్చరించారు.

## దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**గజ్వేల్ టౌన్, నవంబరు 30 (ప్రభాతవార్త):**

గజ్వేల్ పట్టణంలో దొంగతనం కేసును పోలీసులు ఛేదించి నిందితున్ని అరెస్ట్ చేసి చోరీచేసిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. గజ్వేల్ పట్టణానికి చెందిన పోతుల నాగరాజు గజ్వేల్‌కు చెందిన నర్సయ్యను శనివారం పట్టణంలోని మంజునాథ వైన్స్ వద్ద కలిశాడు. మద్యం తాగిపిస్తానని నమ్మించి నర్సయ్యను జాలిగామ రోడ్డులో ఉన్న చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి అక్కడ మద్యం తాగించిన తర్వాత నర్సయ్య మత్తులోకి వెళ్లడంతో పోతుల నాగరాజు అతనిపై ఉన్న ఆభరణాలు రెండు వెండి కడియాలు, రెండు వెండి ఉంగరాలు, 2.5 గ్రాముల బంగారు చెవి పోగు దొంగిలించి అక్కడి నుండి నాగరాజు పారిపోయాడు. ఈ విషయంపై నర్సయ్య స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించి పోతుల నాగరాజును అరెస్ట్ చేసి దొంగిలించిన సొమ్మును రికవరీ చేశారు. ఈ కేసు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన గజ్వేల్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ ముత్యంరాజు, ఎస్ఐ మల్లారెడ్డి, కానిస్టేబుళ్లు రవి, సురేందర్, దివ్య, వెంకటేష్, నాగేష్‌లను గజ్వేల్ ఏసిపి నరసింహులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గజ్వేల్ సిఐ రవికుమార్ మాట్లాడుతూ పోలీసులు ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటారని, అపరిచితులను గుడ్డిగా నమ్మవద్దని ఈ సందర్భంగా సూచించారు.

## మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

**గజ్వేల్, నవంబరు 30 (ప్రభాతవార్త):** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి మన్‌కీ బాత్ 128వ ఎపిసోడ్‌ను ఆదివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని బూత్ అధ్యక్షుడు బైరి రవి మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని సత్యసాయి మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బూత్‌లో ఉండే స్థానిక ప్రజలు హాజరై మోడి మనసులోని మాటలను ఆసక్తికరంగా వింటూ తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ మహిళా మోర్చ అధ్యక్షురాలు కుంకుమ రాణి, బూత్ సెక్రటరీ ఆగుల్ల రమేష్, స్వరాజ్యలక్ష్మి, నరసింహచారి, వెంకటేష్, ఆకాషన తదితరులు పాల్గొన్నారు

## శాంతిభద్రతలకు విఘాతంకలిగిస్తే కఠిన చర్యలు

**హుస్నాబాద్ ఎసిపి సొదారపు సదానందం**



**హుస్నాబాద్ రూరల్. నవంబరు 30, ప్రభాతవార్త:**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హుస్నాబాద్ ఎసిపి సొదారపు సదానందం అన్నారు. ఆదివారం రోజున హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో పాటు కోహెడ మండలంలోని సముద్రాల గ్రామాలలో పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలోఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించడానికి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రజలు నిర్భయంగా పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని, ఓటు వినియోగించుకునేందుకు ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడవద్దన్నారు. ఎవరైన ఎన్నికల ప్రచారంలో ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించాలంటే తప్పనిసరిగా తహసీల్దార్, పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా ఎవరైనా ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తే వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి ఫిర్యాదులు, అనుమానాలు ఉన్నా తక్షణమే నంబర్ 8712667352 కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి కోహెడ ఎస్ఐ పుల్ల అభిలాష్‌తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు. అల్లర్లు సృష్టించాలని చూసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.

## ఏడుపాయలలో జన జాతర



**పాపన్నపేట, నవంబర్ 30, ప్రభాతవార్త ః**

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధిలో ఆదివారం జన జాతర నెలకొంది, సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఏడుపాయలకు చేరుకొని దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, ఆదివారం సెలవు దినం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు ఏడుపాయలకు చేరుకున్నారు, దీంతో ఎక్కడ చూసినా భక్తుల సందడి నెలకొంది ఈసందర్భంగాపలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం కుంకుమార్చనలు, తల నీలాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా వేద పండితులు పార్థివ్ శర్మ, రాము, నాగరాజు, రాజశేఖర్‌శర్మతదితరులుప్రత్యేకపూజలునిర్వహించగా, భక్తులకు ఇబ్బందులురాకుండా ఏడుపాయల ఈవో చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది, సూర్యశ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, బ్రహ్మచారి, నర్సింలు, బత్తినీ రాజు, వరుణచారి ,నరేష్, తదితరులుఏర్పాట్లు చేయగా ఎలాంటి సంఘటనలు జరగకుండాఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## నిరుపేద పద్మశాలీలకు అండగా ఉంటాం



**గజ్వేల్, నవంబరు 30 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌కు చెందిన బండ్ల శ్రీనివాస్ గత ఎనిమిది సంవత్సరాల నుండి పక్షవాతంతో బాధపడుతూ అనారోగ్యానికి గురికావడం వల్ల కుటుంబాన్ని పోషించేవారు లేక దుర్భర జీవితాన్ని గడుపుతున్నట్లు తెలుసుకున్న పద్మశాలి కార్యవర్గ సేవా దళం ఆదివారం బండ్ల శ్రీనివాస్ కుటుంబానికి రూ.10వేల విలువైన నిత్యావసర సరుకులను అందించారు. పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు కోట కిషోర్, యువజన విభాగం అధ్యక్షుడు తలకొక్కుల ప్రేమ్‌కుమార్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్లంరాజు, కోశాధికారి దేవసాని హనుమాన్‌దాస్, సహాయ కార్యదర్శి పాశికంటి శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడు తలకొక్కుల మధుసూదన్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గాడిపల్లి అనూఫ్, జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం, సిద్దిపేట జిల్లా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, యువజన విభాగం ఉపాధ్యక్షుడు నర్సింలు, కోశాధికారిగుండుమల్లేశం, రాచకొండ సాయిమహేష్, తుమ్మ శ్రీనివాస్, సబ్బనిచంద్రమౌళి, తలకొక్కుల వెంకటేశం, మంగళపల్లి సత్యం, సిలివేరి బలరాం, వడ్డేపల్లి ప్రసాద్, బొలిబత్తులశ్రీనివాస్, దీకొండ వేణుగోపాల్, సామల ప్రవీణ్ ు పాల్గొన్నారు.

## నూతన కాలనీలకు స్వచ్ఛ జలాలు

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు: నవంబర్ 30,** ప్రభాతవార్త:శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలోని నూతన కాలనీలకు సైతం మిషన్ భగీరథ జలమండలి ద్వారా స్వచ్ఛ జలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో గల అపార్ట్మెంట్ వాసులకు జలమండలి ద్వారా మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు నూతన రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కృషి డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు అమరేందర్, జనరల్ సెక్రటరీఐలయ్య, శ్రీరాములు, కేడీసీ అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ అరుణ్ బాబు యాదవ్, జనరల్ సెక్రటరీ కోట గౌడ్, పాల్గొన్నారు.

## మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ సర్కార్‌కే దక్కుతుంది



**సిద్దిపేట అర్బన్,నవంబరు 30, ప్రభాతవార్త :**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు 10 యేండ్లు ప్రజలు అవకాశంకల్పిస్తే అన్నివర్గాలను వెూనంచేసిందేతవ్ప ఒరగబెట్టిందేమిలేదని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని 10 యేండ్లు పరిపాలించి అప్పుల కుప్పగాచేశారనివాపోయారు. తెలంగాణప్రజలనుమోసం చేసినందుకే ప్రతిపకహోదాఇచ్చారనిపేర్కొన్నారు. కాంగ్రెస్‌సర్కారు అధికారంలోకి వచ్చిననాటినుంచి నేటీవరకు సిఎంరేవంత్‌రెడ్డినాయకత్వంలో ప్రజాపాలన సాగుతుంటే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతుంటే జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. పేదప్రజలు కడుపు నిండా తినడానికిసన్నబియ్యం, రేషన్‌కార్డులేనిఅర్హులైనప్రతినిరుపేద కుటుంబానికిరేషన్‌కార్డులు, మహిళలకు ఉచితబస్సుసౌకర్యం ,రైతులకు రుణమాఫీ,పంటపెట్టుబడిసహాయం, 200 యూనిట ఉచితకరెంటుఅందించడం జరుగుతుందన్నారు. టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీబొమ్మ మహేష కుమార్ చేసినవ్యాఖ్యలలో తప్పేమిలేదని కెసిఆర్ ఉద్యమం చేస్తే తెలంగాణ రాలేదన్నారు. తెలంగాణప్రజలచిరకాలఅకాంక్షనునెరవేర్చినఘనత సోనియా గాంధీకేదక్కుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలన్న, పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్న కాంగ్రెస్ సర్కార్‌తోనే సాధ్యమవుతుందన్నారు. సమావేశంలోపార్టీ నాయకలుగయాజుద్దీన్, మధు, హర్షద్, ఫరీద్, నజ్జు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పంచాయతీ నామినేషన్ల పర్వం

**సదాశివపేట, నవంబర్ 30 ప్రభాతవార్త :** చివరి రోజు శనివారం నాడు రాత్రి 12 గంటల వరకు దాఖలు చేసిన అభ్యర్థుల 12 వార్డులలో చివరి రోజునాటికిసింగల్ నామినేషన వాయిదా పడుతూ వచ్చిన పంచాయతీఎట్టకేలకు నామినేషన్ల మొదటి ఘట్టం ముగిసింది. సదాశివపేట మండలం లోని30 గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు 272వార్డుమెంబర్లకు గురువారం నుండి శనివారం వరకు మొదటి విడత నామినేషన్ల పర్వం ప్రశాంతంగాముగిసింది.



నామినేషన్ల వివరాలలోకి వెళితే ఆత్మకూర్ కస్టర్ లో ఆత్మకూరు గ్రామం నందు మొత్తం ఐదు సర్పంచ్ స్థానాలకు 36 వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖలయినాయి. అలాగే బాబిల్గాం పంచాయతీకి మూడు సర్పంచ్ స్థానాలకు 16 వార్డ్ మెంబర్లకు,ఏటిగడ్డ సంఘం పంచాయతీలో నాలుగు సర్పంచ్ స్థానాలకు 24 వార్డు మెంబర్లకు, మాలపాడు లో నాలుగు పంచాయతీ స్థానాలకు 16 వార్డు మెంబర్లకు ఎల్లారం పంచాయతీకి మూడు సర్పంచ్ స్థానాలకు 17 వార్డు మెంబర్లకు, పొట్టిపల్లి పంచాయతీకి 9 సర్పంచ్ స్థానాలకు 22 వార్డు మెంబర్లకు నామినేషన్లు దాకలైనట్లు మండల పంచాయతీ అధికారి తెలిపారు. వెల్టూర్ క్లస్టర్లో చివరి రోజు నాటికి వెల్టూర్ పంచాయతీకి సర్పంచ్ ఎన్ని స్థానాలకు వార్డు మెంబర్లు 27 స్థానాలకు, ముబారక్పూర్ (ఏ) పంచాయతీకి ఎనిమిది సర్పంచ్ స్థానాలకు 23 వార్డ్ మెంబర్లకు, ముబారక్పూర్( బి) పంచాయతీకి ఆరు సర్పంచ్ స్థానాలకు 10 వార్డు మెంబర్లకు అభ్యర్థులు నామినేషన్లువేశారు. ఆరూర్ క్లస్టర్ యందు ఆరూరు పంచాయతీకిచివరిరోజు నామినేషన్ లు ముగిసేసరికి పంచాయతీకి ఆరు వార్డు మెంబర్లు 26 మిలిగిరి పేట్ పంచాయతీకి నాలుగు సర్పంచ్ స్థానాలకు 17 వార్డు మెంబర్లకు కోనాపూర్ సర్పంచ్ స్థానానికి 11 వార్డ్ మెంబర్లు 30 అంకెనపల్లి సర్పంచ్ స్థానానికి 9 వార్డు మెంబర్లు 22 చందాపూర్ లో ఏడు సర్పంచ్ స్థానాలకు 16 వార్డు మెంబర్లకు నాగులపల్లి పంచాయతీకి సర్పంచ్ స్థానాలకు వారు వార్డు మెంబర్లకు 18 మంది నామినేషన్లు వేశారు. అలాగే వెంకటాపూర్ క్లస్టర్ యందు వెంకటాపూర్ పంచాయతీకి ఆరు సర్పంచ్ స్థానాలకు 24 వార్డు మెంబర్లకు నిజాంపూర్ పంచాయతీకి రెండు సర్పంచ్ స్థానాలకు 22 వార్డు మెంబర్లకు అలాగే కొలుకూరు పంచాయతీకి మూడు సర్పంచ్ స్థానాలకు 22వార్డుమెంబర్లకు మాచిరెడ్డిపల్లి పంచాయతీకి ఐదు సర్పంచ్ స్థానాలకు 19 వార్డు మెంబర్లకు ఇశ్రితబాద్ సర్పంచ్ స్థానానికిముగ్గురుఅభ్యర్థులువార్డు మెంబర్స్ లకు16 మంది అభ్యర్థులు ఎనకపల్లి పంచాయతీకి నాలుగు సర్పంచ్ స్థానాలకు 18 మంది వార్డ్ మెంబర్లకు నామినేషన్ వేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. మద్దికుంట క్లస్టర్ లో మద్దికుంట పంచాయతీకి సర్పంచ్ స్థానానికి ఏడుగురు పోటీ చేయగా వార్డు మెంబర్లకు 33 మంది సూరారం సర్పంచ్ స్థానానికి ఏడుగురు నామినేషన్లు వేయరా వార్డు మెంబర్లకు 27 మంది 27 మంది తంగడపల్లి సర్పంచ్ స్థానానికి ముగ్గురు వార్డు మెంబర్లకు 20 మంది నామినేషన్ వేశారు పెద్దాపూర్ క్లస్టర్ లో సర్పంచ్ గా అధికారం పొందడానికి 11 మంది నామినేషన్ వేయగా అత్యధికంగా 53 మంది వార్డు మెంబర్లకు పెద్దాపూర్ పంచాయతీలో నామినేషన్ వేశారు నంది కందిలో సర్పంచ్కు 9 మంది వార్డు మెంబర్లకు 39మంది నాగసానిపల్లిలో సర్పంచ్కు ఏడుగురు వార్డు మెంబర్లకు 18, గొల్లగూడెం పంచాయతీకి ఆరు సర్పంచ్ స్థానానికి 28 మందివార్డు మెంబర్లకు అలాగే కంబాలపల్లి పంచాయతీకి సర్పంచ్ స్థానానికి ఐదుగురు వాడు మెంబర్లకు 23 మంది రేజింతల్ సర్పంచ్ స్థానానికి ఏడుగురు వార్డు మెంబర్లకు 18 మంది నామినేషన్ వేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ స్థానానికి పోటీ ఉండగా వార్డు మెంబర్లు మాత్రం 12 చోట్ల సింగిల్ నామినేషన్ వేయడం వలన వారు ఏకగ్రీవంగా గెలవనున్నారు. అంకెనపల్లి లో ఒకటవ వార్డు, బాబిల్గంలో ఒకటి, రెండు, మూడు, నాలుగు, మరియు ఏడవ వార్డులు, మాలపాడు లో 7, 9,10 వ వార్డులు,ముబారక్ పూర్ బి పంచాయతీలో మూడు మరియు ఆరవ వార్డులు,తంగెడపల్లి లో మూడవ వార్డు లలో సింగిల్ నామినేషన్ దాఖలైనట్లు అధికారులు తెలిపారు



కమలాపూర్‌లో శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన దృశ్యం

## శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన

**మనూర్, నవంబరు 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కమలాపూర్‌లో ఆదివారం మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. యువకులు బైక్ ర్యాలీ ఊరేగింపు ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ హాజరై ప్రతిషాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలనుంచియువకులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమన్వయంతో సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుందాం

..ఎమ్మెల్యే సునీతారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి.

శివ్వంపేట, నవంబర్ 30 ప్రభాతవార ః కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుందామని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. ఆదివారం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని చండి జె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పనిచేసి బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆమె అన్నారు. ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుర్తుకొస్తారని రైతులకు రైతుబంధు నాలుగు పంటలకు ఇవ్వాల్సిన రైతుబంధు రెండు పంటలకే ఇచ్చారని, రైతులకు ఎరువుల కొరతతో ఎంతో ఇబ్బందికి గురి చేశారని అభివృద్ధి చేసే వారిని ఓటు వేసి గెలిపించుకోవాలని ఆమె కోరారు. కెసిఆర్ హయాంలో ప్రతి ఒక్క మహిళకు బతుకమ్మ చీరలు అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పేరిట డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న మహిళలకు మాత్రమే ఇస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్, సీనియర్ నాయకులు సింగయ్యపల్లి గోపి, గొర్రె వెంకట్ రెడ్డి, యాద గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షనర్ల అసోసియేషన్ మహాసభ



భెల్ టౌన్‌షిప్‌లో పెన్షనర్‌ల అసోసియేషన్ జిల్లా మహాసభ దృశ్యం

**రామచంద్రాపురం,నవంబరు30,ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని భెల్ టౌన్‌షిప్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టిఎపిఆర్‌పిఏ) ఆధ్వర్యంలో ఆదివారం సంగారెడ్డి జిల్లా మహాసభ-2025 కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 241 ఆసరా పెన్షన్లు పేద వర్గాలకు,రిటైర్డ్ ఉద్యోగులక, ఈపిఎస్ పెన్షన్ పెంపు, సుప్రీం కోర్టు తీర్పుతో వచ్చిన సవాళ, ఇంకా పెండింగ్‌లో ఉన్న హక్కుల సాధన కోసం తాను పోరాడేందుకు అండగా ఉంటామన్నారు. పెన్షనర్ల న్యాయబద్ధమైన ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వంపై ఉన్న డిమాండ్ల సాధనకు ఏకతాటిపై పోరాటం అవసరమన్నారు. కార్యక్రమంలో టిఎపిఆర్‌పిఏ రాష్ట్ర అధ్యక్షులు పి నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర, అఖిల భారత ఈపిఎఫ్ పెన్షనర్స్ కన్వీనర్ జి నారాయణగుప్తా, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వైకుంఠరావు, కార్యదర్శి రామారావు, సీనియర్ సిటిజన్లు, నాయకులు పాల్గొన్నార

## ఆలయ అధ్యక్షునిగా కైలాస లక్ష్మణ్



నూతనంగా ఎన్నుకున్న వెంకటేశ్వరస్వామి ఆలయ కార్యవర్గంతో అధ్యక్షుడు లక్ష్మణ్

గజ్వేల్, నవంబరు 30 (ప్రభాతవార్త):గజ్వేల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ అధ్యక్షునిగా కైలాస లక్ష్మణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు, గౌరవ సలహాదారులు శేషం శ్రీనివాసచార్యులు పేర్కొన్నారు. ఆదివారం వెంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు శంకర్‌శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్, ఆలయ ముఖ్య సలహాదారులు గాడిపల్లి భాస్కర్, ఎన్‌సి.రాజమౌళిలు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వరస్వామి అనుగ్రహంతో అందరూబాగుండాలని, ఆలయఅభివృద్ధిలోనూతన కార్యవర్గం తోడ్పాటునందించాలన్నారు. అందులో భాగంగానే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కమిటీ ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కిషన్, ఉపాధ్యక్షులుగా ఏడెల్లి శ్రీనివాస్, మాందాల తిరుపతిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా దేవులపల్లి రాజారాం, గందె యాదగిరిలను ఎన్నుకోగా వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. డాక్టర్ నరేష్‌బాబు, వంగ మోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు సుభాష్‌చంద్రబోస్, వి.సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, అయిత సత్యనారాయణ, గోలిసంతోష్, చకిలం సంపత్, జగ్గయ్యగారి రాజనారాయణ, దూబకుంట లక్ష్మయ్య, శ్రీనివాసశర్మ, గుంటుకు యాదగిరి, నేతి ప్రసాద్, ఆలయ కమిటీ శాశ్వత సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఇదిలా వుండగా గతంలో ఉన్న ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆలయానికి సంబంధించిన ఖర్చులను, ఆదాయాన్ని చెప్పకపోవడంతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిసింది.